క్లుప్తంగా

ట్రైసైకిళ్లు అందజేత

మునగాల : మండల కేంద్రానికి చెందిన క్రైస్తవ సంస్థ పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు జె.జె.సామ్యూల్‌సన్ గరిడేపల్లి మండలం వెలిదెండ గ్రామానికి చెందిన మోటం లక్ష్మమ్మ, కల్లెం లచ్చమ్మ అనే దివ్యాంగులకు శనివారం మునగాలలో ట్రైసెకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కల్లెం ఏలియా, సుధాకర్, లూకా, రాజు, సుజాత, కవిత పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇంటి గోడ



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మేళ్లచెరువు : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని రేవూరు గ్రామంలో శనివారం మునగాల ఆదిలక్ష్మి అనే వృద్ధురాలి ఇంటి గోడ కూలింది. ఆ సమయంలో వృద్ధురాలు ఇంట్లోనే ఉన్నప్పటికీ గోడ ఇంటి బయటివైపు పడడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. కూలిన ఇంటిని ఎంపీడీఓ ఖాజా అస్గర్‌అలీ, పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. కాగా, నిరుపేద వృద్ధురాలిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

40 మి.మీ వర్షపాతం నమోదు

నేరేడుచర్ల : నేరేడుచర్ల పట్టణం, మండలంలో శుక్ర, శనివారాల్లో ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. శనివారం నేరేడుచర్ల మండలంలో 40 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షంతో విద్యార్థులు పాఠశాలలకు, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లడానికి ఇబ్బంది పడ్డారు.

బ్యాగులు పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న మేనేజర్ శ్రీకాంత్

హుజూర్‌నగర్‌రూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని రాయినిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ శ్రీకాంత్ అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని గోపాలపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువ గల బ్యాగులు, పెన్నులు, కంపాక్స్‌లు పంపిణీ చేశారు. బ్యాంక్ అధికారులను ఎంఈఓ సైదానాయక్ సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కళింగరెడ్డి, ఉపాధ్యాయులు షేక్ పాషా, సైదిరెడ్డి, బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం



నేరేడుచర్ల : సోమారంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

మఠంపల్లి : ముప్పై నెలలు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని ఐసీడీఎస్ సీడీపీఓ హేమ కోరారు. శనివారం మండలంలోని బక్కమంతులగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రం-1 లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి మాట్లాడారు. సూపర్‌వైజర్ నిర్మల, టీచర్ కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మోతె మండల కేంద్రంలో..

మోతె : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీవాణి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అమ్మమాట- అంగన్‌వాడీ బాటలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు జ్యోతి, సునంద, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, సావిత్రి, ఉష, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల పట్టణంలో..

నేరేడుచర్ల : అమ్మమాట- అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం నేరేడుచర్ల పట్టణంలోని 2, 5, 6 వార్డుల్లో గల అంగన్‌వాడీ కేంద్రాలు, సోమారం, కల్లూరు, పుల్లంబండతండా, బోడలదిన్నె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, రణపంగ నాగరాజులు, వార్డు ఆఫీసర్ గోపినాథ్, మధు, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, వెంకటనర్సయ్య, అంగన్‌వాడీ టీచర్ సరిత, ఇంజమూరి ఉపేందర్, సంధ్య, పుష్ప, ఆయాలు పద్మ, నాగమణి, ఏఎన్‌ఎం సునిత, మమత, ఆశా వర్కర్ గురువమ్మ, మాధవి, మంజుల, సునిత, యశోద, నిర్మల ఉన్నారు.



హుజూర్‌నగర్ : అక్షరాభ్యాసం చేస్తున్న కౌన్సిలర్ విజయ, సూపర్‌వైజర్ సోమమ్మ

అంగన్‌వాడీల్లో ఆటపాటలతో విద్య

హుజూర్‌నగర్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం, ఆటపాటలతో విద్య అందుతుందని కౌన్సిలర్ కారింగుల విజయ, సూపర్‌వైజర్ సోమమ్మ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని 1, 2, 5,7, 10వ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రంగమ్మ, నసీమా బేగం, ఆకుల రజిని, ఇట్టిమళ్ల రేణుక, మీసాల నాగమణి, ఆయాలు సరళ, సుజాత, ఉమ, జీవమ్మ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లి : సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న సీడీపీఓ హేమ తదితరులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చిలుకూరు : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ సురభి రాంబాబు అన్నారు. శనివారం చిలుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలతో కలిగే అనార్థాలు, షీటీంలపై ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు గుండు ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలు జాగ్రత్తగా ఉండాలి

మహిళలు ఒంటరిగా పనుల నిమిత్తం బయటకు వెళ్లినప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఎస్‌ఐ సురభి రాంబాబు గౌడ్ సూచించారు. శనివారం చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల రోడ్డు పక్కన పొలం పనుల్లో ఒంటరిగా ఉన్న మహిళలు, రోడ్డుపై వెళ్తున్న మహిళలనే టార్గెట్ చేస్తూ గుర్తు తెలియని వ్యక్తులు వారి మెడలో బంగారు గొలుసులను లాక్కెళ్తున్నారని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో తిరిగితే 100, ఎస్‌ఐ నంబర్ 87126 86044లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

మోడల్ స్కూల్ తనిఖీ

మఠంపల్లి : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి, ఏడీఏ సంధ్యారాణి అన్నారు. శనివారం మఠంపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆంజనేయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్.హరినాథ్ కోరారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరుణ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆశా కార్యకర్తలు లక్ష్మి, సైదమ్మ, శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రంగారెడ్డి మృతి బాధాకరం

మునగాల : మండలంలోని నేలమర్రిలో శనివారం మాజీ మున్సబ్ కన్మతరెడ్డి రంగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. రంగారెడ్డి మృతదేహం వద్ద బీఆర్‌ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మతరెడ్డి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. రంగారెడ్డి మృతి బాధాకరమన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సుంకర అజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మాజీ సర్పంచ్‌లు నర్రా వెంకటరెడ్డి, భిక్షంరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు రాయి రవి, యువసేన సభ్యులు అలీ, వెంకన్న, వంశీ, యుగంధర్ గౌడ్, పోకల లింగయ్య, గ్రామపెద్దలు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

యువకుల శ్రమదానం



పూడికతీత పనులు చేస్తున్న గ్రామ యువకులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో డ్రెయినేజీ పూడిపోయి మురుగు నీరు, వర్షపు నీరు పారక వీధుల్లో నిలుస్తోంది. దీంతో పంచాయతీ సిబ్బంది పూడిక తీత పనులు చేపడుతుండగా గ్రామ యువకులు వారితో కలిసి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కాలువలో పూడికను తొలగించారు. గ్రామంలో విషజ్వరాలు ప్రబలుతున్నాయని గ్రామ ప్రత్యేక అధికారి స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలనికోరారు. కీర్తి వీరబాబు, ఉడతల సతీష్, గంధసిరి శ్రీను, నర్సింహ, మట్టపల్లి, నాగరాజు తదితరులు ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్లలోని బీజేపీ కార్యాలయంలో నేరేడుచర్ల పట్టణ, మండల, పాలకీడు మండల స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునేందుకు ప్రజలకు అండగా ఉంటూ ఎన్నికల హామీలు అమలయ్యేంత వరకు ఉద్యమిస్తామని అన్నారు. పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు సంకల మద్ది సత్యనారాయణరెడ్డి, మండలాల పార్టీ అధ్యక్షులు పొర్ధనబోయిన విజయ్‌కుమార్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, చింతలచెరువు సతీష్, అంబటి నాగేశ్వర్‌రావు, నారాయణరెడ్డి, జగతయ్య, నరేందర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, నరీనాయక్, కిశోర్, నాగిరెడ్డి, నాగయ్య, శంకర్ తదితరులున్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మునగాల : వర్షాలు కురుస్తున్నందున మండల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు కోరారు. శనివారం మునగాల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిథిలావస్థలో ఉన్న గృహాల్లో ఎవరూ నివాసం ఉండకూడదన్నారు. అలాంటి వారు అధికారులకు సమాచారం ఇస్తే వారిని గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు, వసతి గృహాల్లో ఆశ్రయం కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఎంపీఓ ఎస్.భూపాల్‌రెడ్డి, ఆర్‌ఐలు రాధారెడ్డి, రామారావు, అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిలుకూరు : రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ధృవకుమార్ అన్నారు. శనివారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్, ఐబీ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, ఎస్‌ఐ సురభి రాంబాబు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ బలోపేతానికి కృషిచేయాలి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

నడిగూడెం: పీఆర్‌టీయూ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బొల్లికొండ కోటయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సామినేని శ్రీనివాసరావు కోరారు. శనివారం నడిగూడెం మండలంలోని తెల్లబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పదోన్నతులపై వచ్చిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాణోతు నాగేశ్వరరావు, నాయకులు కట్కూరి మధుసూదన్‌రెడ్డి, పుప్పాల వీరబాబు, తీగల నరేష్, ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, శ్రీనివాస్, ఉపేందర్, శారద, సత్యనారాయణ, ఉపేందర్, కరుణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడిన యలమంచమ్మ

గరిడేపల్లి : నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజా సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన యోధురాలు గడ్డం యలమంచమ్మ అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో సాయుధ పోరాట యోధుడు గడ్డం లక్ష్మీనర్సయ్య భార్య యలమంచమ్మ సంతాప సభను యానాల సోమయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పారేపల్లి శేఖర్‌రావు, దుగ్గి బ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, ధనియాకుల శ్రీకాంత్, ముత్యాలు, నర్సయ్య, బంగారయ్య, కాశయ్య, బోయిళ్ల అర్జున్, భిక్షం, వెంకటయ్య, సైదులు, రావులపెంట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.